ఉదయం నమాజ్ తరువాత మీరు మీమీ పనుల్లో కొన్ని గంటల వరకు నిమగ్నులౌతారు. మళ్ళీ కొన్ని నిమిషాల కొరకు మీ ప్రభువు దర్బారులో హాజరౌతారు. సూర్యోదయాన్నుండి యిప్పటి వరకు మీ వల్ల ఏదన్నా పొరపాటుజరిగితే, దానికి చింతిస్తూ పశ్చాత్తాప పడతారు ఉదయం నమాజ్‌లో చేసిన ప్రమాణాన్ని, వాగ్దానాన్ని జ్ఞాపకం చేసుకుంటారు. ఈ విధంగా మీరు మీ విశ్వాసాన్ని తాజా చేసుకొని మళ్ళీ మీ మీ పనుల్లో లీనమైపోతారు. కొన్ని గంటలకాలం గడచిన తరువాత మళ్ళీ అదే ప్రమాణాన్ని తిరిగి తాజా చేసుకుంటారు. మీ దినం యీవిధంగా ముగుస్తుంది. (అంటే ఉదయం మధ్యాహ్నం, సూర్యాస్తమయానికి ముందుజేసే నమాజులు అని అర్థం). రాత్రి వస్తుంది. తిరిగి మీరు మీ విశ్వాసాన్ని మళ్ళీ గుర్తు చేసుకుంటారు. చివరిసారి నిదుర పోయే ముందు మీరు మీ ప్రభువుతో ఉదయం లేవగానే చేసిన ప్రమాణాన్ని మళ్ళీచేస్తారు. (రాత్రి నమాజులు అని అర్థం)

ఏమనిషి జీవితంలో రేయింబవళ్లు యీ విధంగా గడుస్తాయో అతనిలో మార్పు రాకుండా ఉండటం అసంభవం. కాని నమాజ్‌ను కేవలం వంశ పారంపర్యంగా వచ్చే ఆచారంగా, ఒక అలవాటుగా ఎంచి, ఆలోచించకుండా, అర్థం చేసుకోకుండా చేస్తే, అతని జీవితంలో కావలసిన, రావలసిన మార్పు రాదు. చేయవలసిన క్రమాన్ని, విధానాన్ని అర్థం చేసుకుని చేస్తే, నమాజ్ నిస్సందేహంగా మనిషిని చెడునుండి, దుర్మార్గాన్నుండి రక్షిస్తుంది.

జ్ఞతలు కేవలం నీకే నీ పేరు ఎంతో శుభప్రదమయినది. నీఘనత మహో న్నతమైనది. నీవు తప్ప ఆరాధనకు అర్హుడైనవాడెవ్వడు లేడు.

దైవ స్తోత్రంతో మీరు నమాజ్‌ను ప్రారంభించారు. విధేయతకు, దాస్యానికి అల్లా తప్ప ఇతరులెవ్వరూ అర్హులు కారనే మీ విశ్వాసం మీ హృదయంలో, నూతనమైనది. దీని తరువాత...

అఊజు = నేను శరణువేడుకుంటున్నాను.

మిన్ = నుండి

రజీం = తరిమి వేయబడిన, ఛీత్కరింపబడిన, త్రోసివేయబడిన ఛూత్కరింపబడిన

బిస్మి = పేరుతో

రహ్మాన్ = కరుణామయుడు

రహీం = ప్రేమించువాడు, వరము లిచ్చువాడు.

అ ఊజు బిల్లాహి మినష్షయ్తా నిర్రజీం బిస్మిల్లా హిర్ర హ్మాని ర్రహీం.

షైతాన్ జాలాన్నుండి సంరక్షింప బడటానికి, నేను దైవాన్ని శరణు వేడుకుంటున్నాను. కరుణామయుడు, ప్రేమించువాడు ఐన అల్లాహ్ పవిత్ర నామస్మరణతో ప్రారంభిస్తున్నాను.

మీరు నమాజ్‌లో అల్లాహ్‌తో నివేదించుకునే ముందు మీ ఏకాగ్రతను భగ్నం చేయటానికి మీ మనస్సులో అనేకమలిన భావాలను ఉత్పన్నం చేయటానికి ప్రయత్నించే సైతాన్ జాలాన్నుండి రక్షణ కొరకు దైవాన్ని శరణు వేడుతారు. సైతాన్ పన్నిన వలనుండి రక్షింప బడటానికి మీరు స్వయంగాను పైశాచిక విషయాలకు

నమాజ్ 1 లోని ఒక రకాత్ పూర్తి అయింది. ఈ విధంగానే రెండో రకత్2 ను కూడ పూర్తి చెయ్యాలి. మొదటి రకత్‌లో అన్న మాట లన్నింటినీ మళ్ళీ తిరిగి అనాలి.

ఇప్పుడు మీరు (రెండు రకత్‌లు ఐన తరువాత) వినయంతో కూర్చుంటారు. కూర్చున్న పిదప యీ విధంగా అంటారు.

## "తషహ్హుద్"

తహియ్యాత్ — నోటితో చేసే ఆరాధనలు

సలవాత్ = శరీరఅవయవములతో చేసే ఆరాధనలు

తయ్యిబాత్ = ధనంతో చేసే ఆరాధనలు

సలామ్ = శాంతి

అలైక = నీపై,

అయ్యుహ = ఓ !

నబీ = ప్రవక్త

రసూల్ = సందేశహరుడు

రహ్మత్ = కరుణ, దయ, కారుణ్యం

---

1. ప్రతి రకాత్‌లో రెండు సార్లు నుదుటుని భూమిపై పెట్టి సజ్‌దా చేయాలి. సజ్‌దా చేసేటప్పుడు, తలను లేపేటప్పుడు "అల్లాహు అక్బర్" అనాలి.

2. రెండవ రకాత్‌లో "సనా"ను, "అఊజు బిల్లాహి మినష్షయ్‌తా నిర్రజీం"ను చదువకూడదు.

